# మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

**మిరుదొడ్డి, జులై 12, ప్రభాతవార్త :** మనస్థాపంతో వ్యక్తి తన వ్యవసాయ పొలం వద్ద ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని రుద్రారం గ్రామ శివారులో బుధవారం చోటు చేసుకుంది. మిరుదొడ్డి ఎస్ఐ శ్రీధర్‌గౌడ్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖాజీపూర్ గ్రామానికి చెందిన మద్దుల కృష్ణారెడ్డి(52) కుమారుడు గత 6 యేండ్ల క్రితం ఈతకని వెళ్లిపోయి మృతి చెందడంతో కొంత కాలంగా అయన మానసికంగా బాధపడుతున్నారని తెలిపారు. తన భార్యతో వ్యవసాయ పొలానికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిపోయి సాయంత్రం వరకు రాకపోవడంతో పాటు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయలేదని తెలిపారు. దీంతో అనుమానం వచ్చిన భార్య పొలం వద్దకు పోయి చూడగా రేకుల షెడ్‌లో ఉరివేసుకొని అత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించినట్లు తెలిపారు. భార్య విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. కాగా ఖాజీపూర్ గ్రామానికి చెందిన మద్దుల కృష్ణారెడ్డి అత్మహత్య చేసుకొని మృతి చెందగా ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం అంత్యక్రియలలో పాల్గొన్నారు.




## పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ

### రికార్డులు స్వాధీనం.. పదిహేనురోజుల్లో నివేదిక

**హుస్నాబాద్, జులై12, ప్రభాతవార్త :** మహ్మదాపూర్ గ్రామ పంచాయితీ నిధుల దుర్వినియోగంపై జూన్ 12 గ్రామానికి చెందిన గోలిపల్లి శ్రీనివాసరెడ్డి జిల్లా పంచాయితీ అధికారికి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం జడ్పీసిఇవో రమేష్‌బాబు విచారణ నిర్వహించారు. ఇదిలా ఉండగా గ్రామంలో పంచాయితీ నిధులతో పాటు ఉపాధి నిధులకు సంబంధించి తప్పుడులెక్కలు రాసి నిధులు కాజేశారని శ్రీనివాసరెడ్డి ఫిర్యాదు చేయగా విచారణ జరిపిన అధికా రులు రికార్డులు స్వాధీనం చేసుకుని విచారణ నివేదికను ఉన్నతాధికారులకు నివేదించి పదిహే నురోజుల్లో చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ విచారణలో గ్రామస్థులతో పాటు అధికారులు ఎంపివో సత్యనారాయణ, ఎంపిడివో కుమారస్వామి తదిరులు పాల్గొన్నారు.



విచారణ చేస్తున్న జడ్పీసిఇవో రమేశ్‌బాబు



ఎంపిపితో కలిసి సమస్యలు విన్నవిస్తున్న చెరుకు రైతులు, కార్మికుల దృశ్యం

## బకాయిలు చెల్లించాకే ఫ్యాక్టరీని నడపాలి : ఎంపిపి

**జహీరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** చెరుకు రైతులకు చెల్లించాల్సి న బకాయిలు, కర్మాగార కార్మికులకు అందించాల్సి వేతనాలు అందించాకే చక్కర కర్మాగారాన్ని ప్రారంభించాలని ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి యాజమాన్యానికి సూచించారు. నియోజక వర్గంలోని ఆయా గ్రామాల రైతులు, చక్కర కర్మాగార కార్మికులు బుధవారం పట్టణంలోని ఎంపిపి కార్యాలయంలో కలుసుకుని తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ చెరుకు రైతులకు చెల్లించాల్సి న 12 కోట్ల రూపాయలను, కార్మికుల పెండింగ్ జాతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కర్మాగార మరమ్మత్తులు వెంటనూ పూర్తి చేసి క్రషింగ్ ప్రారంబించాలని సూచించారు. చక్కర కర్మాగారాన్ని ఎవరైనా కొనేందుకు యత్నిస్తే తగిన మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతు నాయకులు నర్సింహారెడ్డి, కండెం నర్సింలు, బి శ్రీనివాస్‌రెడ్డి, రామలింగారెడ్డి, రాములు, నాగిశెట్టి రాథోడ్, ప్రియాంక గుండారెడ్డి, వెంకట్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, నాగిశెట్టి, మైనోద్దీన్, భీమయ్య, రాజు నాయక్, అంబి నాయక్, నర్సింలు, నాగిరెడ్డి, మల్లారెడ్డి, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీపై గ్లోబల్ ప్రచారం

### -ఉచిత కరెంటు ప్రకటించింది కాంగ్రెస్ పార్టీయే
### పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి



కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**గజ్వేల్, జులై 12 (ప్రభాతవార్త):** అధికారం మైకంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నేతలకు రైతులే తగిన గుణపాఠం చెబుతారని పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లేనిపోని మాటలు కాంగ్రెస్ పార్టీపై గ్లోబల్ ప్రచారం చేస్తూ పాలన కొనసాగిస్తున్నారన్నారు. గతంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తే ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడ కూడా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడంలేద న్నారు. రాష్ట్రంలో రెండు మూడు ఎకరాలు ఉన్న రైతులకు నిరంత రాయంగా ఎనిమిది గంటలు కరెంటు సరఫరా చేయాలని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్న మాటలను బిఆర్ఎస్ పార్టీ నాయ కులు వక్రీకరించి అబద్దాలను ప్రచారం చేస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి విద్యుత్ కొనుగోలు చేస్తూ బడా బాబులకు కొమ్ముకాస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, న్యాయవాది గోపాల్‌రావు, బెజుగామ శివా రెడ్డి, బయ్యారం మల్లారెడ్డి, క్యాసారం బాబా, అక్కారం యాదగిరి, తాళ్ళ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లిలో 24 గంటలు విద్యుత్ సరఫరా కావడం లేదు

### రైతు సంఘాల రాష్ట్ర నాయకులు : సత్తిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సత్తిరెడ్డి

**కొమురవెల్లి, జులై 12, ప్రభాతవార్త :** కొమురవెల్లి మండలంలో 24 గంటల విద్యుత్ సరఫరా కావడం లేదని పట్టుమని 12 గంటల కంటే ఎక్కువ కరెంటు రావడం లేదని రైతు సంఘం రాష్ట్ర నాయకులు శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. 24 గంటల కరెంటు పేరిట బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు. సిఎం కెసిఆర్ ఎన్నికల సమయంలో రైతులకు రుణ మాఫీ చేస్తానని హామీ ఇచ్చి నేటికి రుణ మాఫీ చేయలేదన్నారు. రైతులపై బిఆర్ఎస్ ప్రభుత్వం కపట ప్రేమ చూపుతుందన్నారు. మండలంలో కరెంటు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులు సాగు నీరు లేక ఇబ్బందులు పడుతున్నారని కాళేశ్వరం నీళ్ళు ఎటుపోతున్నాయని ప్రశ్నించారు. నాయకులు బద్దిపడగ కిష్టారెడ్డి, ఉల్లంపల్లి సాయిలు, నీల బిక్షపతి, సార్ల యాదయ్య, అరుట్ల దయానంద్, పుల్లంపల్లి నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు

## దుర్గమ్మను దర్శించుకున్న సునితారెడ్డి

**పాపన్నపేట, జులై 12, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గ భవాని మాతను బుధవారం మహిళా శిశు సంక్షేమ చైర్మన్ సునితా లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న సునితా లక్ష్మారెడ్డిని ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాతగతం పలుకగా ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సునితా లక్ష్మారెడ్డికి ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించగా ఆలయ సిబ్బంది మధుసూదన్‌రెడ్డి శాలువాతో సత్కరించారు.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పోటా పోటీగా

# దిష్టిబొమ్మల దహనం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి, జులై 12, ప్రభాతవార్త:** జిల్లాలో ఇటు బిఆర్ఎస్ అటు కాంగ్రెస్ శ్రేణులు పోటాపోటీగా బుధవారం దిష్టిబొమ్మలు దహనం చేశారు. అయా పార్టీలకు అనుకూలంగా, నాయకులకు వ్యతిరేకంగా పార్టీ శ్రేణులు నినాదాలు హోరెత్తించారు. రైతులకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న 24 గంటల కరెంటు సరఫరాపై టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యాలను నిరసిస్తూ బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు అయన దిష్టిబొమ్మలను దహనం చేశారు. అలాగే టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సబ్ స్టేషన్ల ఎదుట



గజ్వేల్‌లో వ్యతిరేక నినాదాలు చేస్తున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు

ఆందోళనలు చేపట్టి సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. సిఎం నియోజకవర్గంలోని గజ్వేల్ బిఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు పోటా పోటీగా దిష్టిబొమ్మలను దహనం చేయడంతో కొంత ఉద్రిక్తత ఏర్పడింది. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విద్యుత్ భవన్ ఎదుట ఆందోళన చేపట్టిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులను పోలీసులు అరెస్టు చేసి టూ టౌన్ పోలీసు స్టేషన్‌కు తరలించి అనంతరం విడుదల చేశారు. మొత్తం మీద జిల్లాలో రెండు పార్టీ శ్రేణులు పోటా పోటీగా దిష్టిబొమ్మలు దహనం చేశారు.

### సిద్దిపేటలో..

ఉచిత విద్యుత్‌కు పునాది వేసింది కాంగ్రెస్ పార్టీయేనని.. ఉచిత విద్యుత్ పేరిట రైతులను మోసం చేస్తున్న ఘనత బిఆర్ఎస్ సర్కార్‌కే దక్కుతుందని డీసీసీ ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)లు అన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని విద్యుత్ భవన్ ఎదుట ఆందోళన చేపట్టి సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను అరెస్టు చేసి టూ టౌన్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్కారు రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో విఫలమవుతుందన్నారు. టిపిసిసి



మర్కుక్‌లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న బిఆర్ఎస్ నేతలు

అధ్యక్షులు అమెరికాలోని తానలో ఉచిత విద్యుత్‌పై చేసిన వ్యాఖ్యలను బిఆర్ఎస్ మంత్రులు, ప్రజాప్రతినిధులు, నాయకులు వక్రీకరిస్తూ అయన దిష్టిబొమ్మలను దహనం చేయడం సిగ్గుచేటన్నారు. ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయలేదన్నారు. నిజం మాట్లాడితే బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేరన్నారు. కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకూ పెరుగుతున్న అధారణ చూసి ఓర్వలేక బిఆర్ఎస్ పనిగట్టుకొని కాంగ్రెస్ పార్టీపై నిందలు వస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ముద్దం లక్ష్మీ, మజార్ మాలిక్, తప్పెట శంకర్, బర్మా రామచంద్రం, రాములు, దాస అంజయ్య, గ్యాదరి మధు, అశోక్, అజ్జు యాదవ్, సాయిరాకేష్, కనకయ్య, బింగి యాదగిరి, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

### గజ్వేల్‌లో పోటా పోటీగా దిష్టిబొమ్మల దగ్ధం

**గజ్వేల్, జులై 12 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలో బుధవారం బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నేతలు పోటా పోటీగా దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయగా కాంగ్రెస్ పార్టీ నేతలు సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రెండు పార్టీల నాయకులు పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద దిష్టిబొ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు దృశ్యం

మ్మలను దగ్ధం చేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బిఆర్ఎస్ నేతలు నినాదాలు చేయగా బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు నినాదాలు చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇరు పార్టీల వారు ఒకే ప్రాంతంలో ఒకే సమయంలో దిష్టిబొమ్మలను దగ్ధం చేయడంతో ఆందోళన నెలకొంది. రైతులకు అందజేస్తున్న ఉచిత విద్యుత్ విషయంలో ఇరు పార్టీల ఆదేశాలతో దిష్టిబొమ్మలను దగ్ధం చేయడంతో ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

### కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారు

**మర్కుక్, జులై 12 (ప్రభాతవార్త):**



సిద్దిపేటలో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

రైతులకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని, కాంగ్రెస్, బిజెపి పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని మర్కుక్ మండల ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి మంద బాల్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం బిఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం సిఎం కెసిఆర్ 24 గంటల ఉచిత విద్యుత్ అందజేస్తూ అహర్నిశలు కృషి చస్తుంటే టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు మూడు గంటల విద్యుత్ సరిపోతుందని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భాస్కర్, ప్రవీణ్, నాగరాజు, ఎంపిటిసి చైతన్యశంకర్‌రెడ్డి, గోలి నరేందర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల కనకయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్‌చారి, కొండపోచమ్మ దేవాలయ డైరెక్టర్ మాధవరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కనకయ్య, రాజిరెడ్డి, బిక్షపతి, బాపురెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

### జహీరాబాద్‌లో..

**జహీరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఉచిత విద్యుత్‌పై చేసిన వాఖ్యలు విచక్షణ లేనివిగా ఉన్నాయని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు విచారం వ్యక్తం చేశారు. బుధవారం నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని ధనసిరి గ్రామ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి కేటిఆర్ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించి రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డికి రైతులపై అభిమానం ఏమాత్రం ఉందో అతని మాటలను బట్టి తెలుస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఢిల్లీ వసంత్, మల్కాపురం శివకుమార్, పెంటారెడ్డి, గుండప్ప, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ యాదవ్, బంగారు సురేష్, ఇజ్రాయిల్ బాబి, మిథున్‌రాజ్, ప్రతాప్ కుల్‌కర్ణి, ఓంకార్‌రెడ్డి, తిమోతి, నయిమోద్దిన్, విజయ్‌రెడ్డి, ఉపేందర్ పాటిల్, ఇస్మాయిల్, రాజు, దత్తాత్రి, జనార్ధన్, వీరేష్, గోవింద్‌రెడ్డి, పాపయ్య, మైపాల్, దినేష్, చిన్న యాదవరెడ్డి, శంకర్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ల వారీగా పూర్తి సమాచారం

## ప్రతి అధికారి సేకరించాలి : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ త్వరలో ఉన్నందున ఎలక్షన్ కోడ్ వచ్చేలోపు ఎన్నికల ముందస్తు ఏర్పాట్లలో నియోజకవర్గంలో పోలింగ్ స్టేషన్ల వారిగా పూర్తి సమా చారం ప్రతి అధికారి సేకరించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ సూచించారు. జిల్లా కేంద్రంలోని అర్డీఓ కార్యాలయంలో బుధవారం ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటర్ ధృవీకరణ వివరాలుపై దుబ్బాక, సిద్దిపేట నియోజకవర్గాల మండల స్థాయి అధికారులు, మున్సిపల్ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈఆర్ఓలు ఫామ్- 6,7,8 వివరాలను జాగ్రత్తగా పూర్తి చేయాలన్నారు. గరుడ, ఈఆర్ఓ అన్‌లైన్ అఫ్‌లలో వివరాలు రెండింటిలో సమానంగా ఉండాలన్నారు. మండలంలోని తహశీల్దార్లు, ఎఈఆ ర్ఓలు, బిఎల్ఓలతో అర్డీఓ సమావేశాలు నిర్వహించాలన్నారు. తహశీల్దార్లు ప్రతి రోజు ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలన్నారు. ఇంటింటికి తిరిగి బిఎల్ఓస్ ప్రతి ఓటర్ వివరాలు సరిగా ఉన్నాయ ప్రధానంగా అడ్రస్, వయస్సుకు సంబంధించి పూర్తిగా యుద్ధ ప్రాతిప దికన పరిశీలన చేయాలన్నారు. 100, 80 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు గల ఓటర్ల వివరాలను అధికారులు తప్పనిసరిగా పారదర్శకంగా పరిశీలన చేయాలన్నారు.

దుబ్బాక మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించి పనుల్లో వేగం పెంచాలని అదనపు కలెక్టర్‌కు సూచించారు. ప్రతిది అత్యంత జాగ్రత్తగా పూర్తి చేయాలన్నారు. ఈఆర్ఓ, ఎఈఆర్ఓ, బిఎల్ఓస్ సమన్వయంతో మళ్లీ సమావేశ ంలోపు అన్ని వివరాలను సేకరించాలని అదేశించారు. సమావేశంలో అర్డీఓ రమేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, ఎలక్షన్ డిటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువతీ, యువకులకు ఉచిత లైసెన్స్‌లు

**గజ్వేల్ టౌన్, జులై 12 (ప్రభాతవార్త):** గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని యువతీ, యువకులకు సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు సహకారంతో ఉచితంగా లైసెన్స్‌లను అందజేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం లైసెన్స్ స్లాట్ బుక్ అయిన 250 మంది లబ్ధిదారులకు గజ్వేల్‌లోని సిఎం క్యాంపు కార్యాలయంలో ప్రతాప్‌రెడ్డి స్లాట్ బుకింగ్ పత్రాలను అందజేసి ఆర్టీఓ కార్యాలయానికి పంపించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా 18 నుండి 35 సంవత్సరాలలోపు ఉన్న 9వేల మంది యువతీ, యువకులు లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీని వాస్, గజ్వేల్ జెడ్‌పిటిసి పంగ మల్లేశం, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, కౌన్సిలర్లు గుంటుకు శిరీషరాజు, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉపేందర్‌రెడ్డి, నాయకులు తోట శ్రీనివాస్, ఆర్‌కె. శ్రీనివాస్, అహ్మద్, స్వామిచారి తదితరులు పాల్గొన్నారు.



స్లాట్ బుకింగ్ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

## అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్

## మాటలు నమ్మవొద్దు : సీపీ శ్వేత




అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీపీ శ్వేత

**నంగునూర్, జులై 12, ప్రభాతవార్త :** అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దని సిద్దిపేట సీపీ శ్వేత విద్యార్థులకు సూచించారు. మండల పరిధిలోని అక్కెనపల్లి తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్‌లో బుధవారం విద్యార్థులకు బాలికలు, మహిళల రక్షణ చట్టాలు, ర్యాగింగ్, ఇవిటీజింగ్, ఫోక్సో, షీటీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్‌లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ శ్వేత పాల్గొని మాట్లాడారు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు. మహిళల భద్రతకు ఎల్లవేళాల అందుబాటులో ఉంటూ సేవలు అందించడం పోలీసుల బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. బాలికల, మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చట్టాలు చేయడం జరిగిందన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. మహిళలు మగ వారితో పోటీ పడి ఉద్యోగాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. మంచిగా చదువుకోవడం వలన భవిష్యత్ ఉన్నతంగా ఉంటుందన్నారు. మహిళలు వేధింపులకు గురి అయితే షీ టీంకు ఫిర్యాదు చేయాలన్నారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు కాల్ చేసి తక్షణ పోలీసు సహాయం పొందాలన్నారు. 18 యేండ్లు నిండకుండా వివాహాలు చేస్తే వెంటనే 1098కు ఫోన్ చేయాలన్నారు. ఎవరైనా వేధించిఇన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, 112,1098, షీటీమ్ వాట్సప్ నంబరు 8712667343, మహిళా పోలీసు స్టేషన్ నంబరు 8712667435కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవీందర్‌గౌడ్, మహిళా సీఐ దుర్గ, అధ్యాపకులు, రాజగోపాల్‌పేట ఎస్ఐ రాజుగౌడ్, షీటీమ్, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

### ఉత్తమ సేవా పతకాలు అందుకున్న అధికారులు

**సిద్దిపేట రూరల్, జులై 12, ప్రభాతవార్త :** ప్రజలకు గుర్తుండేలా పోలీసు అధికారులు విధులు నిర్వహించాలని సీపీ శ్వేత సూచించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులకు, సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం సేవా పతకాలు అందజేసింది. చేర్యాల సీఐ వెంకటేశ్వర్‌రెడ్డికి శౌర్య పతకం ప్రకటించగా 12 మందికి సేవా పతకాలు ప్రకటించింది. ఈ సందర్భంగా సీపీ శ్వేత మాట్లాడుతూ పోలీసుశాఖలో అంకితభావంతో నీతి నిజాయితీగా విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి తప్పకుండా గుర్తింపు వస్తుందన్నారు.

## తపస్‌లో సభ్యత్వాల నమోదు : జిల్లా అధ్యక్షులు దత్తాత్రి

**న్యాల్‌కల్, జులై 12, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులకు సభ్యత్వ పత్రాలను అందచేశారు. మండలంలోని మిర్జాపూర్, చాల్కి, చీకూర్తి, హద్నూర్, మల్గి గ్రామాల్లోని పాఠశాలల్లో ఉపాధ్యాయులకు సభ్యత్వ నమోదు ప్రక్రియ నిర్వహించినట్లు తపస్ జిల్లా అధ్యక్షులు దత్తాత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా దత్తాత్రి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పాడినప్పటి నుంచి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశించామని, కాని తమ ఆశలు అడియాశలయ్యాయన్నారు. కజులై 31న ఆర్‌డిఓ అధికారులకు వినతి పత్రాల అందచేస్తామని, ఆగస్టు 5న జిల్లా కలెక్టరేట్‌ల వద్ద ధర్నా, ఆగస్టు 19న హైద్రాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శేఖర్, విజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి తుకారాం, మండల సంఘటన కార్యదర్శి సంజీవ్‌కుమార్, ఉపాధ్యక్షులు రాజు నాయక్, బాలకృష్ణ, రాము, సోమశేఖర్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

## రైతులను తప్పుదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**బెజ్జంకి, జులై 12, ప్రభాతవార్త :** ఎన్నారైలు అడిగిన ప్రశ్నకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమాధానంగా మాట్లాడిన సందర్భంలో కేవలం వారికి అణుగుణంగా మలుచుకొని బిఆర్ఎస్ నాయకులు ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మండల కేంద్రంలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేవారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులను తప్పుదోవ పట్టిస్తూ బిఆర్ఎస్ నాయకులు నీచ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. సిఎం కెసిఆర్ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. రైతులకు రుణ మాఫీ చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న అదారణ చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు కొత్త నాటకానికి తెరలేపరని విమర్శించారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శానగొండ శ్రావణ్, శ్రీకాంత్ యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

### రైతులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్

**కౌడిపల్లి, జులై 12, ప్రభాతవార్త:** తెలంగాణ రైతుల అభ్యున్నతికై రాష్ట్ర సిఎం 24 గంటల ఉచిత కరెంట్ అందజేస్తే చూసి ఓర్వలేక టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి రైతుల పట్ల అనుచిత వాఖ్యలు చేసినందులకు బుధవారం నాడు కౌడిపల్లి మండల కేంద్రంలో 765డి జాతీయ రహదారిపై బఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించి, రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ శ్రేణులు దగ్ధం చేశారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సార రామగౌడు ఆధ్వర్యంలో ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, రైతులు జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రామగౌడు మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ సాగు నీటి కోసం 24 గంటల కరెంట్ సరఫరా చేస్తే, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కేవలం 3 గంటల ఉచిత కరెంట్ సరిపోతుందని రైతులపై అను చిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని అన్నారు. అనంతరం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మకు శవయాత్ర చేసి, జాతీయ రహదారిపై దగ్ధం చేశారు. ఎంపిపి రాజు నాయక్, మహమ్మద్ నగర్ సొసైటీ వైస్ చైర్మెన్ చిలుముల చిన్న చిన్నంరెడ్డి, సర్పంచులు కుర్మ శేఖులు, యేల్లం, నరహరి, లక్యనాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు అమర్‌సింగ్ రాథోడు, నాయికోటి లింగం, నాయికోటి శ్యాంసుందర్ రావు, కాంతరావు, బోయిని వీరయ్య, రవి సాగర్ పాల్గొన్నారు.



రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం



టేక్మాల్‌లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు



చిన్నశంకరంపేటలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం



నర్సాపూర్ బస్టాండ్ వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం



కొల్చారంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు



వర్గల్‌లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు



ములుగులో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న దృశ్యం

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**టేక్మాల్, జూలై 12 ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను టేక్మాల్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు వీరప్ప, మండల ప్రధాన కార్యదర్శి అవినాష్ మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్ రద్దు చేయాలని దుర్మార్గపు ఆలోచనను ఖండిస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశామన్నారు. రైతుల సంక్షేమానికి ప్రవేశ పెట్టిన కార్యక్రమాలను రద్దు చేయాలన్న ఆలోచనలను మానుకోవాలని వెంటనే రైతులకు క్షేమపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ యశ్వంత్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రాజాగౌడ్, యువనాయకులు నాయికోటి భాస్కర్, మాజీ ఎంపిటీసీ సిద్దయ్య, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, సత్యం, సాయి, గోపాల్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

**చిన్నశంకరంపేటలో...**

**చిన్నశంకరంపేట, జూలై 12, ప్రభాతవార్త:** రైతులను అవమానపరిచిన రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలని ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి రైతులకు అందించే విద్యుత్‌పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం చిన్నశంకరంపేటలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడు గంట విద్యుత్తు సరిపోతుందని అనడం సిగ్గుచేటన్నారు. రైతులను అవమానపరిచని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో భారాస పార్టీ మండలాధ్యక్షుడు రాజు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, నాయకులు అంజిరెడ్డి, రవీందర్,శ్రీనివాస్‌రెడ్డి, చంద్రం, శ్రీను, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**అక్కన్నపేటలో...**

**రామాయంపేట, జూలై 12, ప్రభాతవార్త:** రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో బుధవారం రైతులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. అమెరికా పర్యటనలో భాగంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు మూడుగంటల విద్యుత్తు సరిపోతుందని, అనవసరంగా బిఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల విద్యుత్తు ఇస్తుందని అనుచిత వ్యాఖ్యలు చేయడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అక్కన్నపేట గ్రామంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రైతులను గాని, వ్యవసాయాన్ని చులకన చేసి మాట్లాడిన రేవంత్ రెడ్డి, వెంటనే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నరెందర్‌రెడ్డి, శ్రావణ్‌గౌడ్, రాజు, అశోక్,స్వామి, కృష్ణ, పద్మయ్య, స్వామి, సుందరయ్య, విజయ్ రైతులు పాల్గొన్నారు.

**నర్సాపూర్‌లో...**

**నర్సాపూర్, జూలై 12, ప్రభాతవార్త:** వ్యవసాయానికి ఉచిత కరెంటు అవసరం లేదంటు టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నర్సాపూర్ బస్టాండ్ వద్ద ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మెదక్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు అవోక్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకటనర్సింగరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోగ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు పంబల్ల బిక్షపతి, నాయకులు హబీబ్‌ఖాన్, కుమ్మరి నాగేశ్, సూరారం నర్సింలు, సత్యంగౌడ్, ఆంజనేయులుగౌడ్, సాగర్, దావూద్, సర్పంచ్ సేనాధిపతి, నాయకులు మూసాపేట్ రవి,వివిద గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

**కొల్చారంలో...**

**కొల్చారం జూలై 12, ప్రభాతవార్త:** రైతుల పాలిట శాపంగా మాట్లాడే కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లోని వస్తే తరిమి కొడతామని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంపల్లి గౌరీ శంకర్‌గుప్తా, హెచ్చరించారు. ఉచిత విద్యుత్‌పై టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వాఖ్యలపై బిఆర్ఎస్ నేతలు ఫైర్ అయ్యారు. కొల్చారంలో పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్ ఆధ్వర్యంలో కొల్చారం-హైద్రాబాద్ ప్రధాన రహదారిపై రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని, ప్రజల మూడు వేళ్ల నోట్లోకి వెళతాయన్న విషయం గమనించకుండా రైతులకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్ దండగ అనడం రేవంత్‌రెడ్డి అవివేకాన్ని చాటుతోందని విరుచుకుపడ్డారు. కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షులు అల్లు మల్లారెడ్డి, కాశీనాథ్, దేవన్న గారి శేఖర్, వడ్ల ప్రభాకర్, గజిని వెంకట్‌గౌడ్, ఏడుపాయల డైరెక్టర్ కొమ్ముల యాదగౌడ్, కరెంట్ రాజాగౌడ్, బిఆర్ఎస్ మండల యువత అధ్యక్షులు కోనాపూర్ సంతోష్‌రావు, కొమ్మల రవీందర్‌గౌడ్, దుర్గేష్‌గౌడ్, సొసైటీ చైర్మన్ చిన్నారపు ప్రభాకర్, నయింబాబు, సందీప్, సర్పంచ్ రమేష్, సోమ నర్సింలు, నెల్లి కిష్టయ్య, బండి రమేష్, ఎంపిటిసి సభ్యులు ఆదం, మత్యుంగారి సంతోష్‌కుమార్, రూప్లా, హరిచంద్రా నాయక్, వార్డు సభ్యులు సురేష్, తలారి దుర్గేశ్, సారా సుదర్శన్, ఎర్రోళ్ల శ్రీనివాస్, చౌకత్ తదితరులు పాల్గొన్నారు.

**వర్గల్‌లో...**

**వర్గల్, జులై 12 (ప్రభాతవార్త):** రాష్టంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తుంటే రేవంత్ రెడ్డి కనీసం 12 గంటలు విద్యుత్ సరఫరా చేయడం లేదని అన్న మాటలు బూటకమని జెడ్‌పిటిసి బాల మల్లుయాదవ్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. వర్గల్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలందరికీ తెలుసని ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గమనించాలని సూచించారు. రైతులకు బిఆర్ఎస్ పార్టీ ఎటువంటి మేలు చేస్తుందో రైతులను అడిగి తెలుసుకోవాలన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయకపోతే పంటలు ఎలా పండుతున్నాయని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు అదుపుతప్పి మాట్లాడవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు దేవగనిక నాగరాజు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

**-ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి**

**ములుగు, జూలై 12 (ప్రభాతవార్త):** రైతుల సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. బుధవారం ములుగు రాజీవ్ రహదారిపై టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఏఎంసి చైర్మన్ జహంగీర్‌లతో కలిసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు బిఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందజేస్తుంటే రేవంత్‌రెడ్డి రైతులకు అన్యాయం జరిగే విధంగా మూడు గంటల విద్యుత్ సరఫరా చేస్తే సరిపోతుందని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు సలీం, వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, సర్పంచ్‌లు భూపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బాలు, గణేష్, రామచంద్రం, ఎంపిటిసిలు హరిబాబు, ప్రవీణ్, నాయకులు అర్జున్‌గౌడ్, జుబేర్‌పాషా, బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నగేష్, కరుణాకర్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, శ్రీరాములు, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు ఓటమి భయం పట్టుకుంది

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతరాజు రమణ**



మాట్లాడుతున్న రమణ

**చిన్నశంకరంపేట, జూలై 12, ప్రభాతవార్త:** టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించి బిఆర్ఎస్ పార్టీ రాజకీయంగా లబ్ధిపోందాలని చూస్తోందని,కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పోతరాజు రమణ అన్నారు. బుధవారం చిన్నశంకరంపేటలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడు రైతు వ్యతిరేఖ చట్టాలకు సీఎం కేసీఆర్ మద్దతివ్వలేదా అని ప్రశ్నించారు. నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్తు ఇస్తుంటే కేసీఆర్ ఎక్కడ నుంచి ఇస్తారని అనలేదా అని అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ పేరుతో ప్రభుత్వం ప్రవేటు సంస్థలతో కుమ్మక్కై ప్రజాధనం దుర్వినియోగం అవుతుందన్నారు. అమెరికాలో రేవంత్‌రెడ్డి మాట్లాడిన అంశాలపై రాజకీయంగా లబ్ధిపోందాలని బిఆర్ఎస్ పార్టీ చూస్తోందన్నారు. కాంగ్రెస్ అంటేనే రైతులు.... రైతులు అంటేనే కాంగ్రెస్ అని అన్నారు.అధికారంలోకి వస్తే ఎం చేస్తామో రైతు డిక్లరేషన్‌లో చెప్పామని, ఇప్పుడు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు వక్రీకరిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెదే అధికారం అని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామిలను నేరవేర్చని ప్రభుత్వం, ఓటమి భయంతోనే లేని పోని ఆరోపణలు చేసి ప్రజల దృష్టిని మరలించాలని చూస్తోందన్నారు. ఎవరు ఎన్ని చేసిన రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ మాత్రమే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను సభ్యులుగా చేర్చి సంఘాన్ని బలోపేతం చేస్తా



రైతు ఉత్పత్తిదారుల సంస్థ నూతన అధ్యక్షుడు వెంకటరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, జూలై 12, ప్రభాతవార్త :** రైతు ఉత్పత్తిదారుల సంస్థ సమావేశం చిన్నకోడూరులోని రైతువేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మాచాపూర్ గ్రామానికి చెందిన ఏలేటీ వెంకటరెడ్డిని రైతు ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏలేటీ వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులను సంఘటితం చేయడానికి ఎఫ్‌పిఓలు పని చేస్తాయన్నారు. మంత్రి హరీష్‌రావు సహకారంతో రైతులకు మరిన్ని సేవలు అందిస్తానని తెలిపారు. రైతులను సంఘంలో సభ్యులుగా చేర్చి సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. ఎంపిపి మాణిక్యరెడ్డి సహకారంతో రైతులకు పంటల అధిక దిగుబడిపై అవగాహన సదస్సులు నిర్వహిస్తానని వివరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కామిని శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కామిని ఉమేష్‌చంద్ర, ఎంపిపి ఉపాధ్యక్షులు కీసర పాపయ్య, పిఎసిఎస్ చైర్మన్ బొడిగె సదానందంగౌడ్, గౌరవాధ్యక్షులు పిన్నింటి అబ్బిరెడ్డి, ఉపాధ్యక్షులు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి, కోశాధికారి మొండయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో బాలుడికి గాయాలు

**కొల్చారం, జూలై 12, ప్రభాతవార్త:** కుక్కల దాడిలో బాలుడికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం మండల కేంద్రమైన కొల్చారంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన తెనుగు దత్తాత్రి కుమారుడు ఉదయ్ తేజ్ ఇంటి వద్ద ఆడుకుంటున్న సమయంలో వీధి కుక్కలు గుంపుగా చేరుకుని బాలుడిపై దాడి చేశాయన్నారు. కుక్కల దాడిలో గాయపడ్డ బాలుడిని వెంటనే హైద్రాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## సర్పంచి కుటుంబానికి పరామర్శ

**చిన్నశంకరంపేట, జూలై 12, ప్రభాతవార్త:** మండల పరిధి రుద్రారం గ్రామ సర్పంచి మంచాల లక్ష్మణ్ తల్లి రాజమ్మ ఇటీవల అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి దశదిన కర్మలో పాల్గొన్నారు. ఆయన వెంట భారాస పార్టీ మండలాధ్యక్షుడు రాజు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, నాయకులు పడాల శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులున్నారు.



టేక్మాల్‌లో సమ్మె నిర్వహిస్తున్న గ్రామ పంచాయితీ కార్మికులు

## పంచాయతీ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు

**టేక్మాల్, జూలై 12 ప్రభాతవార్త:** సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎంపిడిఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికుల తలపెట్టిన సమ్మె 7వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించేవరకు మద్దతును కొనసాగిస్తామన్నారు. కనీస వేతనం రూ. 19 వేలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, జిఓ 51ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మన్ కిషన్, మాల్లారెడ్డి, సత్యనారాయణ, టేక్మాల్ పట్టణ అధ్యక్షులు కిశోర్, మండల కో ఆప్షన్ సభ్యులు మజర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంగమేశ్వర్, యన్‌యస్‌యుఐ వర్కింగ్ జిల్లా ప్రెసిండెంట్ మహేష్‌రెడ్డి, రవి, అనిల్ వెంకట్‌గౌడ్, పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు పెంటయ్య, నాయకులు సదానందం, మల్లేశం, అంజయ్య సత్యమ్మ, పులేంధర్, రాజు, వీరయ్య సాయిలులతో తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారంలో పారిశుధ్య కార్మికుల సమ్మె



సమ్మె చేస్తున్న పారిశుధ్య కార్మికుల

**కొల్చారం, జూలై 12, ప్రభాతవార్త:** సమస్యలను పరిష్కరించాలంటూ పారిశుధ్య కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె బుధవారంతో 7వ రోజులకు చేరుకుంది. మండల కేంద్రమైన కొల్చారంలో మెదక్-హైద్రాబాద్ ప్రధాన రహదారి పక్కలో బస్టాండ్ ఆవరణలో చేపడుతున్న సమ్మెలో కార్మికులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా చాలీ చాలని వేతనాలతో పనులు చేస్తున్నా తమను రెగ్యూలరైజ్ చేయడం పోవడం విడ్డూరంగా ఉందని, తమను వెంటనే రెగ్యూలరైజ్ చేసి బకాయి పడ్డ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 19వేల 3 వందలు అందించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**నర్సాపూర్, జూలై 12, ప్రభాతవార్త:** విద్యా సంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన విధ్యాసంస్థల బంద్ నర్సాపూర్‌లో విజయవంతమైంది. నర్సాపూర్ పట్టణంలోని కొన్ని విద్యాసంస్థలు ముందస్తుగానే బంద్ పాటించగా మరికొన్ని విధ్యాసంస్థలను ఎస్ఎఫ్ఐ నాయకులు బంద్ చేయించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో నెలకొన్నసమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు పట్టణంలోని అంబెద్కర్ చౌరస్తాలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్, డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్, నాయకులు రాజేశ్, రవిందర్, మోహన్, సాయికుమార్, బాను ప్రసాద్ తదితరులు పాల్గన్నారు.





ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

**చిన్నశంకరంపేట, జూలై 12, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల ఇంచార్జి ప్రవీణ్ డిమాండ్‌చేశారు. బుధవారం చిన్నశంకరంపేట పట్టణంతోపాటు వివిధ గ్రామాల ప్రభుత్వ,ప్రవేటు విద్యా సంస్థలను మూసివేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నప్పటికి పుస్తకాలు, ఎకరూప దుస్తులను అందించడంలో జాప్యం చేయడం తగదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను భర్తి చేయాలని, కేజిబివిలలో మధ్యాహ్న భోజనానికి అదనపు నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు ఎకరూప దుస్తులు, అందించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఛలో హైదరబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్,రాకేష్,కృష్ణ, మణికాంత్, రమేష్, పోచయ్య, రఘు తదితరులున్నారు.





మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ మండల ఇన్‌చార్జి ప్రవీణ్



విద్యార్థులను సన్మానిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

## క్విజ్ పోటీలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం

**గజ్వేల్ టౌన్, జూలై 12 (ప్రభాతవార్త):** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని తాజ్ హోటల్‌లో ఇటీవల ఆర్థిక అక్షరాస్యతపై క్విజ్ పోటీ నిర్వహించగా ఇందులో మర్కూక్ మండలం పాములపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నాగచైతన్యరెడ్డి, కీర్తనలు సిద్దిపేట జిల్లా తరపున పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచారు. బుధవారం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను గజ్వేల్ పట్టణంలోని సిఎం క్యాంపు కార్యాలయంలో ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారికి రూ.10వేల నగదు పురస్కారం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి మల్లేశం, కౌశిక్, అజయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుగుణాకర్, ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

**రామాయంపేట, జూలై 12, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రైతులకు 24 గంట ఉచిత విద్యుత్తు ఇవ్వడం లేదని, అలాగే ఉచితవిద్యుత్తుపై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను కేటీఆర్, టీఆర్ఎస్ మంత్రులు వక్రీకరించి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం రామాయంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్ దిష్టి బొమ్మలను దహనం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్యామ్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాదగిరి, కౌన్సిలర్ అనిల్, ఎంపీటీసీ నాగులు, యూత్‌కాంగ్రెస్ కార్యదర్శి మధుగౌడ్, నాయకులు భాను, తార్యా నాయక్, హరి, సతీష్, కిషన్, బాబు, రాకేష్, సల్మాన్, శంకరయ్య, సిద్దిరాములు పాల్గొన్నారు.

**నర్సాపూర్‌లో...**

**నర్సాపూర్, జూలై 12, ప్రభాతవార్త:** టిపిసిసి పిలుపుమేరకు నర్సాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రైతులకు 24 గంటల విద్యుత్ ఇస్తామన్న మాట వట్టి భూటకమన్నారు. 24 గంటల కరెంటు కాదుకదా 10 గంటల నుండి 12 గంటల ఇస్తూ రైతులకు ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. కాగా రైతులకు ఉచిత కరెంటును ప్రారంభించి బిల్లులను మాఫీ చేసింది కాంగ్రెస్ పార్టీ హయాంలోనేనని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జ్యోతిసురేశ్‌నాయక్,నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఉదయ్‌కుమార్, రుస్తుంపేట ఎంపిటీసీ అవోక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్, మాలమహనాడు జిల్లా అధ్యక్షులు నరేశ్, నాయకులు నర్సింగరావు, రాధాకృష్ణా గౌడ్, శ్రీశైలంయాదవ్, మలేల్ష్‌యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్, నాయకులు రశీద్, దుర్గేశ్, బిక్షపతి, షకీల్, షమీ. అజ్జు, నవాజ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

**టేక్మాల్‌లో...**

**టేక్మాల్, జూలై 12 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్ మాట్లాడుతూ రైతులకు 24 గంటల పేరుతో రైతాంగాన్ని మోసం చేస్తున్నారని మండి పడ్డారు. తెలంగాణకు విద్యుత్ కొనుగోలు విషయంలో 64 వేల కోట్లు అప్పుచేశారని విమర్శించారు. అప్పట్లోనరైతులకు ఉచిత్ విద్యుత్‌ను అందించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో కాలయాపన తప్ప ప్రజలకు, రైతులకు ఒరగబెట్టింది ఏమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మన్‌కిషన్, మాల్లారెడ్డి, సత్యనారాయణ, టేక్మాల్ పట్టణ అధ్యక్షులు కిశోర్, మండల కో ఆప్షన్ సభ్యులు మజర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంగమేశ్వర్, యన్‌యస్‌యుఐ జిల్లా వర్కింగ్ ప్రెసిండెంట్ మహేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ములుగులో...**

**ములుగు, జూలై 12 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని కల్లబొల్లి మాటలు చెప్తూ రైతులను మోసం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్త ఆరోపించారు. బుధవారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి ఆదేశాలతో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ దేశంలో వాడ వాడకు, ఇంటింటికి విద్యుత్ వెలుగులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్న కెసిఆర్ ప్రభుత్వం కనీసం 6 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇవ్వడంలేదన్న విషయం ఏ సబ్‌స్టేషన్‌కు వెళ్లినా తెలుస్తుందన్నారు. తొమ్మిదేళ్లలో విద్యుత్ సంస్థలను సుమారు 87వేల కోట్ల అప్పుల్లో ముంచి తన అవినీతికి తెలంగాణ ప్రజానీకాన్ని బలి పెట్టిన ఘనుడు సిఎం కెసిఆర్ అని అన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కరుణాకర్‌గౌడ్, నర్సింలు, గణేష్, నయామొద్దీన్, సత్తిరెడ్డి, బాబు, ప్రవీణ్‌రెడ్డి, సురేష్, కనకయ్య, అర్జున్, భుజంగరెడ్డి, రవి, మహేందర్, నాయకులు పాల్గొన్నారు.



నర్సాపూర్ కెసిఆర్ చిత్రపటాన్ని దహనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



రామాయంపేటలో కెసిఆర్ దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న కాంగ్రెస్ నేతలు



టెక్మాల్ సబ్‌స్టేషన్ ఎదుట కేసిఆర్ దిష్టి బొమ్మదగ్ధం చేస్తున్న కాంగ్రెస్‌శ్రేణులు



ములుగులో కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

**బెజ్జంకి, జూలై 12, ప్రభాతవార్త :** వ్యవసాయరంగ అభివృద్ధికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తుంటే టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి 24 గంటల విద్యుత్ సరఫరాను నిలిపివేయాలని అనుచిత వ్యాఖ్యాలు చేయడం సరికాదని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. బుధవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యాలను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు,ఎంపిటీసిలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**రేవంత్‌రెడ్డికి రైతులే గుణపాఠం చెబుతారు**


తొగుటలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

**తొగుట, జూలై 12, ప్రభాతవార్త :** ఉచిత్ విద్యుత్ వద్దంటున్న టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి తెలంగాణ రైతులు సమయం వచ్చినప్పుడు తగిన గుణపాఠం చెబుతారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ సరఫరాపై రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యాలను నిరసిస్తూ బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన తెలిపి దిష్టిబొమ్మను దహనం చేశారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా రైతులకు 24 గంటల ఉచిత కరెంటు అందిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిదులు గోవర్ధన్‌రెడ్డి, స్వామి, నర్సింలు, మల్లారెడ్డి, అరుణ్‌కుమార్, చంద్రారెడ్డి, రమేష్, నర్సింలు, శ్రీనివాస్‌గౌడ్, అశోక్, షేక్ అబీద్, ఐలయ్య, పోచయ్య, మహేష్, ఎల్లయ్య, రాములు, స్వామిగౌడ్, రాములు, కర్ణాకర్,లింగం, రాజశేఖర్, రాంబాబు, నరేష్, ఎల్లంగౌడ్, ప్రభుదాస్, అంకుశం తదితరులు పాల్గొన్నారు.

**రైతులకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి**

**-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**


రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**హుస్నాబాద్, జూలై 12, ప్రభాతవార్త :** రైతులకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపన చెప్పాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న డిమాండ్ చేశారు.బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉచిత విద్యుత్ విషయంలో రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బిఆర్ఎస్ నాయకులతో కలసి రాస్తారోకో నిర్వహించి ఆయన చిత్రపటాన్ని దగ్ధం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం రైతుబంధు, రైతు బీమా,24 గంటల ఉచిత విద్యుత్, సాగునీరు అందిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తుంటే, కాంగ్రెస్ అధ్యక్షుడు రైతులకు 3 గంటల విద్యుత్ సరిపోతుందని వారి మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడడం సరికాదన్నారు. వెంటనే రైతులకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి లకావత్ మానస సుభాష్, వైస్ చైర్మెన్ అయిలేని అనిత శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డితో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**రైతు వ్యతిరేకి రేవంత్‌రెడ్డి**

**ఎంపిటిసిల రాష్ట్ర నాయకుడు దేవి రవీందర్**


రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**కొండపాక, జూలై 12, ప్రభాతవార్త :** రైతుల వ్యతిరేకి రేవంత్‌రెడ్డి అని ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కొల సద్గుణ, ఆర్‌బిఎస్ మండల కోఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య, రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దేవి రవీందర్ అన్నారు. బుధవారం కుకునూరుపల్లిలో, వెలికట్ట క్రాస్ రోడ్డులో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను వారు దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, అమెరికాలోని తానాలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడం దండగా అనడం సరైంది కాదన్నారు. రేపు రైతుబంధు, బీమా దండగా అంటాడని విమర్శించారు. కొంత కాలానికి రైతులే దండగా అనే లాగున్నడని అనుమానం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణచెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొండపాక మండల పరిధిలోని వెలికట్ట క్రాస్ రోడ్డు రాజీవ్ రహదారి పై రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచులు బచ్చలి మహిపాల్, రమేష్, కొల శ్రీనివాస్, దరశథం, కనకయ్య, పిడిశెట్టి శ్రీనివాస్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు సాయిబాబా, ఎంపిటిసి భూములు గౌడ్, ప్యాక్స్ వైస్ చైర్మన్ అమరేందర్, నాయకులు పొల్కంపల్లి నరేందర్, ఐలయ్య, రుషి, అనంతుల నరేందర్, తూం మహెందర్, ఇండ్ల కనకయ్య, కొల రవీందర్, రాజలింగం, రమేష్‌రెడ్డి, కనకయ్య, రాంరెడ్డి, రవి, పెద్దంకుల శ్రీనివాస్, చంద్రశేఖర్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**గురుకులలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం**

**హుస్నాబాద్, జూలై 12, ప్రభాతవార్త :** సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల హుస్నాబాద్‌లో ఇంటర్ మీడియట్ ఎంఈసి, సిఈసి, ఒకేషనల్ ఎలక్ట్రికల్ టెక్నిషియన్ గ్రూపులలో ఇంటర్ మొదటి సంవత్సరం ఖాళీ సీట్ల భర్తికి పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత ఆసక్తి గల విద్యార్థులు తమ ఒరిజినల్ ధృవపత్రాలతో 15వ తేదీలోపు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**అసిస్టెంట్ కుక్ కోసం దరఖాస్తుల ఆహ్వానం**

**కొండపాక, జూలై 12, ప్రభాతవార్త :** తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల హాస్టల్‌లో అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అర్హత ఆసక్తి కలిగిన వారు ఈ నెల 14 నుండి 20వ తేదీవరకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అసిస్టెంట్ కుక్ కోసం దరఖాస్తు చేసుకునే వారు 7వ తరగతి సర్టిఫికెట్‌తో పాటు 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉన్న వారు టిఎస్ఎంఎస్ బాలికల హాస్టల్ స్పెషల్ ఆఫీసర్‌కు దరఖాస్తులను అందజేయాలని తెలిపారు. 7వ తరగతి సర్టిఫికెట్‌తో పాటు నివాస ధృవికరణ పత్రం జత చేసి ఇవ్వాలన్నారు. మండల్ లెవల్ కమిటీ ఆధ్వర్యంలో ఎంపిక జరుగుతుందన్నారు. ఎమైన సందేహాలుంటే 9392510825 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.


చిన్నకోడూరులో కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్‌నాయకులు


కొహెడలో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


మిరుదొడ్డిలో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


దుబ్బాకలో కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


కొండపాకలో కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


హుస్నాబాద్‌లో కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

# గ్రామ గ్రామాన సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

**కొహెడ/చిన్నకోడూరు/మిరుదొడ్డి, జూలై 12,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెంచెల్ చెరువుపల్లి గ్రామంలో విద్యుత్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు భీంరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్‌ను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఉచిత కరెంటుపై చేసిన వ్యాఖ్యలను బిఆర్ఎస్ కుట్రపూరితంగా వక్రీకరిస్తూ తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. వరి వేస్తే ఉరే అని చెప్పిన కెసిఆర్ రేవంత్‌రెడ్డిని విమర్శించడం తగదన్నారు. రైతులకు ఏకకాలంలో రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు. రాబోయేరోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రైతులకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సంపత్‌రావు, బీమ్‌రెడ్డి మల్లారెడ్డి, దూలం శ్రీనివాస్‌గౌడ్, రవీందర్, రమేష్, జేరిపోతుల పోచయ్య, జేరిపోతుల ప్రసాద్, మల్లేష్, శ్రీకాంత్, వేణు, శేఖర్, యాదగిరి, చందు, అజయ్, మనోహర్, శివ, వెంకటేశ్వర్లు, సాయితేజ, కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**చిన్నకోడూరులో...**

రైతులకు ఉచిత కరెంటు సరఫరాలో రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను బిఆర్ఎస్ నాయకులు వక్రీకరిస్తున్నారని.. ఇలాంటి దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు అన్నారు. టీసీపీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అదేశాల మేరకు మండల పరిధిలోని పెద్దకోడూరు సబ్ స్టేషన్ ఎదుట సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత విద్యుత్ రద్దు చేస్తామని రేవంత్‌రెడ్డి ఎక్కడా చెప్పాలేదన్నారు. రైతులను మోసం చేస్తున్న ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మహేందర్‌యాదవ్, పర్శరామ్, జయంత్, నాగరాజు, శంకర్, ప్రశాంత్, శేషు, చిన్న మహేందర్, ఎల్లం, రాజు, రాకేష్, ఎల్లయ్య, రాజమల్లు, అరవింద్, వినయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**మిరుదొడ్డిలో...**

మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్దెల రాజేశం ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మద్దెల రాజేశం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకే బిఆర్ఎస్ నాయకులు టిపిసిసి అధ్యక్షుడు ఉచిత కరెంటు సరఫరా చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ నాయకులు ఆడుతున్న నాటకాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలతోపాటు రైతులకు తగు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు హర్షద్, మహేష్, రాజు, ప్రభాకర్, కిష్టయ్య, మహేందర్, కుమార్, జాంగీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీనివాస్‌రెడ్డి అదేశాలతో అక్బర్‌పేట-భూంపల్లిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బాలనర్సగౌడ్, వెంకటస్వామిగౌడ్, అశోక్, రమేష్, బాలమల్లు, యాదగిరి, యాదవరెడ్డి, యాదగిరి, చందు, సుమలత, నాగరాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

**దుబ్బాకలో...**

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), జూలై 12, ప్రభాతవార్త:** తొమ్మిదేళ్లలో విద్యుత్ సంస్థలను రూ.60 వేల కోట్ల అప్పుల్లో ముంచి ప్రజా సొమ్మును సిఎం కెసిఆర్ దోచుకున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కపల్లి బాలనర్సగౌడ్, పాతూరి వెంకటస్వామిగౌడ్, ఉపాధ్యక్షుడు జి.ఆశోక్ ఆరోపించారు.టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జీ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సబ్ స్టేషన్ ఎదుట ప్రధాన రహదారిపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బైటాయించి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా అప్పుల్లో ముంచిందని ఆరోపించారు. రైతులకు రూ.1లక్ష రుణామాఫీ చేయకుండా మాయామాటలు చెబుతూ కాలం గడుపుతున్నారన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ రైతులకు ఏకకాలంలో రెండు లక్షల వరకు రైతులకు రుణామాపి చేస్తామని, పెట్టుబడి సహాయం కింద ఎకరాకు 15 వేలు, జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియ కో ఆర్డినేటర్ గాజుల రమేష్, ప్రధాన కార్యదర్శి కోనాపురం బాలమల్లు, ట్రెజరరి యాదగిరి, పిషర్‌మాన్ మండల అధ్యక్షుడు అన్నబోయిన చంద్రశేకర్, నాయకులు రెడ్డిపల్లి యాదవరెడ్డి, మమ్ము గౌడ్, తరుణ్, యాదగిరి, చందు, కనకయ్య, మల్లేషం, స్వామి పాల్గొన్నారు.

**కొండపాకలో...**

**కొండపాక, జూలై 12, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసరి లింగరావు ఆధ్వర్యంలో బుధవారం సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కొండపాక, కుకునూరుపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు లింగరావు, విరుపాక శ్రీనివాస్‌రెడ్డ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు మొదట ఉచిత విద్యుత్‌ను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాలు, రైతుల పక్షాన పోరాడే పార్టీ అన్నారు. రైతులకు 24 గంటల కరంటు ఇవ్వటమే కాంగ్రెస్ విధానమన్నారు.అదేవిధంగా విరుపాక శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మేదినిపూర్ సబ్ స్టేషన్ ముందు సీఎం కేసీఆర్ దిష్టి బోమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్పుల మల్లేశం, పర్శరాములు, మల్లిఖార్జున్, చిరంజీవి, ఉప సర్పంచ్ కొమురయ్య, బ్రహ్మం, నాగరాజు, రవి, మామిడి గోపి, బోయిని రఘు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**హుస్నాబాద్‌లో...**

**హుస్నాబాద్, జూలై 12, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రైతులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ వారిపై ప్రేమ ఉన్నట్లు నటిస్తూ మొసలి కన్నీరు కారుస్తోందని టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి అన్నారు. బుధవారం పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తా, సబ్‌స్టేషన్ ముందు టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఉచిత విద్యుత్‌పై చేసిన వ్యాఖ్యలను తప్పుతోవ పట్టిస్తున్నారని ఆరోపిస్తూ సిఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్‌ల చిత్రపటాలను ఆ పార్టీ నాయకులతో కలసి దగ్ధం చేశారు.

ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తూనే ఇండ్లలో వేలకు,వేల రూపాయలు బిల్లులు వసూలు చేస్తోందని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు మీడియాలో వస్తున్నప్పటికి ప్రజల్లో కాంగ్రెస్‌కు వచ్చే ఆదరన చూసి ఓర్వలేకనే పార్టీపై బిఆర్ఎస్ ప్రభుత్వం బురద చల్లే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య,వెన్న రాజు,బురుగు కిష్టస్వామి,బంక చందుతో పాటు తదితరులు పాల్గొన్నారు.


పార్టీ కండువ కప్పుతున్న ఎమ్మెల్యే రఘునందన్ రావు

**బిజెపి తీర్థం పుచ్చుకున్న అచ్చుమాయిపల్లి యువకులు**

**దుబ్బాక, జూలై 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అచ్చుమాయిపల్లి గ్రామానికిచెందిన సుమారు 50 మందికిపైగా యువకులు దుబ్బాకలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రఘునందన్ రావు సమక్షంలో బుధవారం బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రఘునందన్ రావు కృషితోనే దుబ్బాకలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు దుబ్బాక ఆదర్శంగా నిలబెట్టినందుకు యువకులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ భలోపేతానికి ఎమ్మెల్యే రఘునందన్ రావుతో కలసి పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబాటి బాలేష్ గౌడ్, పార్లమెంట్ ఇంచార్జీ చింత సంతోష్ గుప్త, మంద అనిల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఎస్ఎన్ చారి, సుంకు ప్రవీణ్,వెంకట్, రవీందర్, పుట్ట వంశీ, తదితరులు పాల్గొన్నారు.

**రైతులు పంట వివరాలను నమోదు చేసుకోవాలి : ఎడిఎ**


రాయపోల్‌లో మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఎడిఎ బాబునాయక్

**రాయపోల్, జూలై 12 ప్రభాతవార్త :** రైతులు పంట వివరాలను సంబంధిత వ్యవసాయ అధికారుల వద్ద నమోదు చేయించుకోవాలని ఏడిఏ బాబునాయక్ సూచించారు. బుధవారం రాయపోల్‌లో పంట నమోదు వివరాలను పరిశీలించారు. అనంతరం వరి నారు, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు వానకాలంలో ఏ పంటలు వేస్తున్నారో వ్యవసాయ అధికారి వద్ద నమోదు చేయించుకోవాలన్నారు. రైతులు పంట వివరాలు నమోదు చేయించుకోకపోతే అమ్మే సమయంలో ఇబ్బందులు పడుతారని, ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందలేరని తెలిపారు. అలాగే వరి నారులో ఆశించే మొగి పురుగుకి కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు లేదా క్లోరోపైరిపాస్ 2ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. అలాగే మొక్కజొన్నలో ఆశించే కత్తెర పురుగుకి ఇమామెక్టిన్ బెంజోమేట్ 80 గ్రాములు ఎకరానికి స్ప్రే చేయాలని లేదా, క్లోరాంటనిలిప్రోల్ 4కెజి ఎకరానికి సుడిలో వేసుకోవాలని రైతులకు ఆయన సూచించారు.

**పంచాయతీ కార్మికులకు సర్పంచ్ క్షమాపణ చెప్పాలి**


నంగునూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**నంగునూర్, జూలై 12, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెచేస్తుంటే వారిని బెదిరింపులకు గురిచేస్తూ దుర్భాషలాడిన గట్లమల్యాల సర్పంచ్ తప్పిని రమేష్ కార్మికులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని మండల కేంద్రంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నారని తెలిపారు. కార్మికులను సమ్మెలో పాల్గొనవద్దని సర్పంచ్ తిప్పని రమేష్ బెదిరింపులకు గురిచేయడం సరికాదన్నారు. కార్మికులపై సర్పంచ్ అనుచితంగా వ్యాఖ్యాలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. కార్మికులకు సర్పంచ్ వెంటనే క్షమాపణ చెప్పాలని లేనియెడల చట్టపరంగా చర్య తీసుకునేందుకు ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో మల్లయ్య, రాజమౌళి, రవి, నరసింహులు,నర్సవ్వ, మండంలోని పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి**


పంచాయతీ కార్మికుల సమ్మెకు సంఘీభావం ప్రకటిస్తున్న బిజెపి నాయకులు

**చిన్నకోడూరు, జూలై 12, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో చేపట్టిన గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెకు బుధవారం బిజెపి నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు పిట్ల పర్శరాములు మాట్లాడుతూ గ్రామాలను స్వచ్చతగా ఉంచడానికి కార్మికులు ప్రతి నిత్యం ఎంతో శ్రమిస్తారని తెలిపారు. గ్రామాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ప్రజలు అనారోగ్యాల బారినపడకుండా పంచాయతీ కార్మికులు చేస్తున్న కృషి చాల గొప్పదన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు బిజెపి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శివరాంగౌడ్, ఎర్రవెల్లి రాజిరెడ్డి, ముచ్చర్ల నాగరాజు, విష్ణుమూర్తి, రవీందర్, సంపత్, కోటిలింగం, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**గ్రామ పంచాయతీ కార్మికులపై వేధింపులు ఆపాలి**

**-సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య**

**వర్గల్, జూలై 12 (ప్రభాతవార్త):** గ్రామపంచాయతీ కార్మికులపై అధికారుల వేధింపులు ఆపాలని, వారి పనికి తగిన వేతనం అందజేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. వర్గల్‌లోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె బుధవారం 7వ రోజుకు చేరుకోగా వారి సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. పిఆర్‌సి కమిటీ ప్రకారం కనీస వేతనం రూ.19,500 అమలు చేయాలని, ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలన్నారు. గ్రామపంచాయతీలలో 99 శాతం దళితులే పనిచేస్తున్నారని వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో


మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య

సిఐటియు నాయకులు రంగారెడ్డి, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు చెన్నయ్య, చంద్రం, యాదగిరి, ఎల్లం, కరుణాకర్, నారాయణ, యాదమ్మ, లక్ష్మి, కుమార్, స్వామి తదితరులు పాల్గొన్నారు.


ప్రధాన రహదారిపై అర్థనగ్న ప్రదర్శన చేస్తున్న కార్మికులు

**పంచాయతీ కార్మికుల అర్థనగ్న ప్రదర్శన**

**హుస్నాబాద్, జూలై 12, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీలలో మల్టీ పర్పస్ వర్కర్ జీవోను రద్దు చేసి,తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని కోరుతూ బుధవారం పంచాయతీ కార్మికులు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట హుస్నాబాద్ టూ కరీంనగర్ ప్రధాన రహదారిపై కార్మికులు అర్థనగ్న ప్రదర్శన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు ఏడు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు.కార్మికులు చేస్తున్న సమ్మెకు వైఎస్ఆర్ టిపి నియోజకవర్గ కన్వీనర్ అయిలేని మల్లిఖార్జునరెడ్డి తమ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి**


పంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న సిపిఐ నాయకులు

**బెజ్జంకి, జూలై 12, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ సిబ్బంది, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మెకు బుధవారం సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. గ్రామాలను ప్రతి నిత్యం శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. పంచాయతీ కార్మికులను, సిబ్బందిని క్రమబద్ధీకరణ చేసి కనీస వేతనం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో దొంతర వేణి మహేష్, కట్కూరి నరేష్, రోడ్డ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

**మద్దూరు మండలంలో విద్యాసంస్థల బంద్ సంపూర్ణం**

**మద్దూరు, జూలై 12, ప్రభాతవార్త :** రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం ఏఐఎస్‌బి, ఇతర వామ పక్షా విద్యార్థి సంఘాల అధ్వర్యంలో నిర్వహించిన బంద్ మండలంలో విజయవంతంగా ముగిసింది.ఈ సందర్భంగా ఏఐఎస్‌బి మండల అధ్యక్షులు సాయికిరణ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలు లక్షలాది రూపాయాల ఫీజులు వసూలు చేస్తున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సంక్షేమ హాస్టల్స్‌లో పెరిగిన ధరులకు అనుగుణంగా ప్రభుత్వం వెంటనే మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలన్నారు. మన ఊరు మన బడి పథకంలో అన్ని పాఠశాలలను చేర్చి అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు శివకుమార్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.


విద్యా సంస్థల బంద్ నిర్వహిస్తున్న దృశ్యం

